## 168 క్రీస్తు పాపికి ఆశ్రయము

రా – అసావేరి (చాయ: ఉన్నపాటున) తా – త్రిపుట

పరమ రక్షక యేసు – ప్రభువా నే నీ పాలఁ పడితి పాలన సేయవే = ధరజనంబులుసేయు బహువిధ – దురితములు క్షమియించి సద్గతి తెరవు జూపి తరింపఁజేసెడి – దొరవటంచును మరుగుజొచ్చితి ॥పరమరక్షక॥

1. క్షితి [1]నబ్ధి తీర [2]పై కతయైన నెన్ననా – [3]యితియౌను లెక్కింపఁగా = [4]కుతల జన్మంబెత్తియేనిట – బ్రతుకు దినముల – జేయునఘములు – మతి దలపనిమితా [5]యుతంబులు – పతితు డనునాగతి యెరుంగను ॥పరమరక్షక॥
2. [6]పసలేని మాయా దు – ర్వ్యసనంబులను జెంది – దెసదప్పి యున్నాఁడను = వసుధలో దుష్టునికి లోఁబడి – మసలజాలని బలహీనత – [7]గసటు కన్నులగప్పి కడు మా – నసము దూలి విలాపినైతిని ॥పరమరక్షక॥
3. మదితప్పి గొఱ్ఱెల – మంద బాసినగొఱ్ఱె – చెదరి చలించినట్లు = వదలకెపుడు దురాత్మలైరి స – ముదయమునఁ బడితిరిగి వడిచెడి – మదికి విశ్రమమేమి లేమిని – హృదయ సంతాపముల సుడిఁబడి ॥పరమరక్షక॥
4. [8]మదపున్నాగము భంగి – మత్తిల్లి దుర్భావ – హృదయుఁడనై చెడితిని = గొదగొనుచు గాయములతో నా – యెద దృఢంబించుకయు లేమినిఁ – గదల శక్యము గాక మూల్గుచు – గొదువలకు లోనైతి ద్రోహిని ॥పరమరక్షక॥
5. అమిత దురాత్ముఁడ – నని కడఁ ద్రోయక – క్షమియింపు మీ కరుణచే = తమిని మిక్కిలి దుర్విషయగుణ సముదంబులు జుట్టి పాపపు – తమము గప్పియు గలుషకానన – సమితిలోఁబడి శ్రమలు నొందుచు ॥పరమరక్షక॥

– రావూరి రంగయ్య

## 169 యేసు పాపికి ఆశ్రయుఁడు

రా – శంకరాభరణము తా – అట

పాపి కాశ్రయుఁడవు నీవే – యేసు నీవే

1. ఉన్నత లోకము విడిచిన నీవే = కన్నియ గర్భమునఁ బుట్టిన నీవే యేసు నీవే ॥పాపి॥

[1]సముద్రము. [2]ఇసుక. [3]సాధ్యమాను. [4]భూమి. [5]పదివేలు. [6]కాంతి. [7]మాలిన్యము. [8]ఏనుగు.



2. అజ్ఞాన నాశన [1]బ్రధ్నుఁడవు నీవే = విజ్ఞాన దాయక పరగురువు నీవే – యేసు నీవే ॥పాపి॥
3. చెదరిన పాపుల వెదకెడు నీవే = చెదరిన గొఱ్ఱెల కాపరివి నీవే – యేసు నీవే ॥పాపి॥
4. రోగిష్ఠులకు [2]స్వస్థ ప్రదుఁడవు నీవే = మ్రోగు నార్తుల యొక్క మొఱవిను నీవే – యేసు నీవే ॥పాపి॥
5. నర పుత్రులకు నీతిఁ గరపించు నీవే = కరము చాఁపి కష్టములు ద్రోయు నీవే – యేసు నీవే ॥పాపి॥
6. శాత్రవాంతరమున మృతుఁడవు నీవే = మైత్రిఁ జూపఁగ మృత్యుద్ధతుఁడవు నీవే – యేసు నీవే ॥పాపి॥
7. భవ దీయ పదకంజ దాసుండ నేనే = [3]భవ మగ్న నను ముక్తుఁ జేయుము నీవే – యేసు నీవే ॥పాపి॥

– మిక్కిలి నమూయేలు

## 170 క్రీస్తుని దయ

రా – ముఖారి తా – ఆది

యేసుక్రీస్తు ప్రభువా – మేము నీ – మోక్షముఁ బొందుటకు = దోసపు లోకము – లోనికి వచ్చితి – దోషులఁ బ్రోచుటకు ॥యేసు॥

1. పరిశుద్ధుఁడ వీవు – ఇలలో – పాపుల నందరిని = పరిపరివిధ – కృప – వాక్కులతోడను – పిలిచితి వెల్లప్పుడు ॥యేసు॥
2. సత్యపు నడతలతో – జగతిని – సర్వాద్భుతములను = నిత్యముఁ జేయుచు – నీ కృప చాల – యిలలోఁ దెల్పితివే ॥యేసు॥
3. అతి పుణ్యాత్ముఁడవే – [4]క్షితిలో – [5]వెతలను బొందితివే = మృతిని బొందియు – మూఁడవ దినమున – బ్రతికియు లేచితివే ॥యేసు॥
4. పాపుల మని తెలిసి – నీదగు దాపున జేరఁగనే = పాపముఁ బాపుచు ప్రాపుగ నుండెడి – ప్రభుఁడవు నీవెగదా ॥యేసు॥

[1]సూర్యుఁడవు. [2]ఆరోగ్యము నిచ్చువాఁడవు. [3]పాపములో మునిగినవాఁడనగు. [4]భూమిలో. [5]కష్టములను.